TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 సంచిక : 10 | మంగళవారం, జూన్ 23, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

### ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు, మహబూబ్‌నగర్‌లో

## రాజ్‌నాథ్-రేవంత్ భేటీలో కీలక అంశాలు

**ఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి.. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన భేటీలో తెలంగాణకు సంబం ధించిన కీలక అంశాలపై చర్చించారు. ఆది లాబాద్ ఎయిర్‌పోర్టు విషయంతోపాటు.. మ హబూబ్‌నగర్‌లో డీఆర్‌డీఓ ప్రాజెక్ట్, గాంధీ సరోవర్ ప్రాజెక్టులపై చర్చలు జరిపారు. ఆదిల ాబాద్ ఎయిర్‌పోర్టు సహకరిస్తామన్న రేవంత్ రెడ్డి.. కార్గో, ఎమ్ఆర్ఓ, హ్యాంగర్ వంటి వాటిని కూడా ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి .. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. దాదాపు 20 నివి ుషాల పాటు తెలంగాణ ప్రాజెక్టులు, అంశాలపై చర్చలు జరిపారు. ప్రస్తుతం ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి.. మూసీ సుందరీకరణలో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం




రక్షణ శాఖ భూములను బదిలీ చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడం వల్ల ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్ ఎయిర్‌పోర్టుకు సహకరిస్తామని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఇక ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ టెర్మిన ల్‌తో పాటు కార్గో, ఎమ్ఆర్వో, హ్యాంగర్ సౌక ర్యాలు కూడా ఆదిలాబాద్‌లో కల్పించాలని తేల్చి చెప్పారు. హ్యాంగర్స్ ఏర్పాటుకు ఆదిలా బాద్ ఎయిర్‌పోర్టు అనుకూలంగా ఉం టుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహ బూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర సమీపంలో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) ప్రాజెక్ట్ తొందరగా మంజూరు చేయాలని కోరారు.భారత వాయుసేన టెర్మినల్‌తో రేవంత్ రెడ్డి కోరారు.

### లక్నో అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

## ఎక్స్‌గ్రేషియా ప్రకటన




**లక్నో :** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో సోమవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీ గంజ్ లోని పురానియా ప్రాంతంలో ఉన్న ఓ మూడు అంతస్తుల భవనంలోని కోచింగ్ సెంటర్ చెల రేగిన మంటల కారణంగా 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.వివరాల్లోకి వెళ్తే.. పురానియాలోని ఓ వాణిజ్య భవనంలో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌లో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే దట్టమైన పొగ భవనం మొత్తాన్ని చుట్టుముట్టడంతో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు భవనం పై అంతస్తుల నుంచి కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారంతా 20 నుంచి 24 ఏళ్లలోపు వయసు వారేనని అధికారులు తెలిపారు.ఈ ప్రమాద వార్త తెలియగానే ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ హుటాహుటిన ఘటనా స్థలానికి పర్యవేక్షించారు.

### ఆర్డీఎస్‌లో తెలంగాణ

## నీటి వాటాపై రాజీ లేదు

### : మంత్రి ఉత్తమ్ కుమార్



**హైదరాబాద్, జూన్ 22:** తెలంగాణ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) సచివాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

## తమిళనాడు సీఎం విజయ్ పుట్టినరోజు..

### - గోల్డ్ రింగ్‌లు పంచిన మంత్రి

**తమిళనాడు:** తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ జరుపు కుంటోన్న మొదటి పుట్టిన రోజు కావడంతో టీవీకే పార్టీ కార్యకర్తలు, దళపతి అభిమానులు సంబరాలు మిన్నంటు త ున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు మంత్రి తన నియోజ కవర్గంలో అప్పుడే పుట్టిన పిల్లలకు గోల్డ్ రింగ్‌లను అందించి, తమ నేతపై అభిమానం చాటుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబం ధించిన వీడియో నెట్టింట్ వైరల్ అవుతోంది. అలాగే, తమిళనాడులోని వందలూరు, కురంబట్టి జూలో సందర్శకులను ఉచితంగా అనుమతించి, ఆ మొత్తాన్ని అటవీ మంత్రి ప్రభుత్వానికి చెల్లించారు.రాష్ట్రవ్యాప్తంగా తమిళనాడు ముఖ్య మంత్రి, టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇదే మొదటి పుట్టిన రోజు కావడంతో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఈ సందర్భంగా పలుచోట్ల సేవా




కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించి, తమ అభి మానం చాటుకున్నారు. తమిళనాడు మత్స్యశాఖ మంత్రి, తూత్తుకూడి ఎమ్మెల్యే శ్రీనాథ్.. ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు బంగారు ఉంగరాలను కానుకగా ఇచ్చారు. తూత్తుకూడి ప్రభుత్వ ఆసుపత్రికి తన అనుచరులతో కలిసి వెళ్లిన మంత్రి.. సోమవారం జన్మించిన ఆరుగురు శిశువులకు ఆయన గోల్డ్ రింగులను తొడిగారు. అనంతరం తల్లీబిడ్డలు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు.ప్రస్తుతం ఈ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోను చూసి కొందరు నెగెటివ్‌గా కామెంట్ చేస్తున్నారు. 'ఇది ప్రజల సొమ్మా? సీఎం విజయ్ రూ.600 కోట్ల ఆస్తుల్లోదా' అంటూ ప్రశ్నిస్తున్నారు."అది టీవీకే అయినా, డీఎంకే అయినా, ఈ తెలివితక్కువ మూర్ఖుల ఓటు బ్యాంకు కోసం ఫోటో-ఆప్‌లు, సైకలాజికల్ ఆపరేషన్ల కోసం కోట్లాది రూపాయల ప్రజలు పన్నులు చెల్లించిన డబ్బును తగలబెట్టడం తమిళనాడుకు శాపం!! మరోవైపు అప్పులు పెరుగుతూనే ఉన్నాయి!! అప్పులు పెద్దవా లేక ఈ బుద్ధిహీనుల మూర్ఖత్వం పెద్దదా అని తేల్చుకోలేకపోతున్నాను!!" అని మరొకరు ట్వీట్ చేశారు.

ఇదిలా ఉండగా, సీఎం జన్మదినాన్ని పురస్కరించుకుని వందలూరులోని అర్జిగ్నర్ అన్నా జూ, సేలం జిల్లాలోని కురంబపట్టి జూలోకి సందర్శకులను ఉచితంగా అనుమతించారు. ముందుగా కొనుగోలు చేసిన వారికి ప్రభు త్వానికి ఆ డబ్బులు చెల్లించారు.

## ఇసుక, బొగ్గు మాఫియాకు అడ్డొస్తే లారీతో తొక్కిస్తారా..

### భూపాలపల్లి డీటీవో మరణంపై హరీశ్‌రావు అనుమానాలు

**హైదరాబాద్, జూన్ 22:** బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జయశంకర్ భూపాలపల్లి డీటీవో వెంకన్న మరణించడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. వెంకన్న ప్రమాదం వెనుక దాగిన నిజాన్ని వెలికితీయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అధికారులను బెదిరిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక మాఫియా, బొగ్గు మాఫియాలకు అడ్డొస్తే లారీలతో తొక్కించి చంపిస్తారా అని మండిప డ్డారు.అధికారులను బెదిరిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక మాఫియా, బొగ్గు మాఫియా వివరాలను బయటపెట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. డీటీవో వెంకన్న మరణం వెనుక ఉన్న వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. సమగ్ర విచారణ జరిపి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏం జరిగిందంటే..భూపాలపల్లి జిల్లా గణపురం మండలం



చెల్పూర్ శివారులోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో వేగంగా దూసుకొచ్చిన బొగ్గు టిప్పర్ లారీ డీటీవో వెంకన్నను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు.

## మమతకు ఊహించని షాక్..

### తృణమూల్ కాంగ్రెస్ కొత్త బాస్‌గా సీనియర్ ఎమ్మెల్యే..!



**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వరసగా షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజ యంతో మొదలు.. రెబెల్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరా యింపులతో సతమతమవుతున్న మమత ఈసారి ఏకంగా పార్టీ అధ్యక్షురాలి పదవిని క ోల్పోయింది. రెబెల్ ఎమ్మెల్యే వర్గం ఆమెను టీఎంసీ అధినేత్రిగా తొలగించింది. మమత స్థానంలో టీఎంసీ నాయకుడిగా సీనియర్ ఎమ్మె ల్యే అరూప్ రాయ్ ఎంపికయ్యాడు. అంతేకాదు పలువురు సన్నిహితులు సైతం మమతకు దూరమయ్యారు.తృణమూల్ కాంగ్రెస్‌పై మమతా బెనర్జీ పట్టు కోల్పోయింది. 1998లో టీఎంసీని స్థాపించి మూడు దశాబ్దాలుగా పశ్చిమ బెంగాల్‌లో చక్రం తిప్పిన మమత.. అనూహ్యంగా పార్టీ చైర్ పర్సన్ పదవికి దూరమయ్యారు. రిటాబ్రతా బెనర్జీ నేతృత్వంలోని రెబెల్ ఎమ్మెల్యేలు మమతను తమ బాస్‌గా నిరాకరించారు. సీనియర్ ఎమ్మెల్యే అరూప్ రాయ్‌ని టీఎంసీ కొత్త నాయకుడిగా ఎన్నుకున్నారు. అంతేకాదు.. తమదే అసలైన తృణమూల్ కాంగ్రెస్ అని రిటాబత్రా వర్గం ప్రకటించింది. అంతటితో సరిపెట్టకుండా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీని పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీగా తప్పించారు.స్థానిక న్యూ టౌన్‌లోని హోటల్‌లో పార్టీ కౌన్సిలర్లతో సమావేశమైన రిటాబత్రా బెనర్జీ.. పార్టీలో ఐదేళ్ల అనంతరం సంస్థాగత మార్పులు జరగలేదని, నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.

### అమరావతి క్వాంటం వ్యాలీలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం..

## దేశంలోనే తొలిసారి, సరికొత్త రికార్డ్!

**అమరావతి:** అమరావతిలోని క్వాంటం వ్యాలీలో స్వదేశీ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్ 4 కెల్విన్ (-269 డిగ్రీల సెల్సియస్) కు చేరుకుంది. ఇది మన దేశం, రాష్ట్ర చరిత్రలో సరికొత్త మైలురాయిగా భావిస్తున్నారు. దేశీయ పరిజ్ఞానంతో క్వాంటం ప్రయోగాలకు అవసరమైన అతిశీతల వాతావరణం 4 కెల్విన్ సృష్టించే 'డైల్యూషన్ రిఫ్రిజిరేటర్'ను మేధా టవర్స్‌లో అభివృద్ధి చేశారు. ఈ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.అమరావతిలోని క్వాంటం వ్యాలీ సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ క్వాంటం టెక్నాలజీ ప్రస్థానంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. మేధా టవర్స్‌లోని క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ స్వదేశీ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్ 4 కెల్విన్ (-269 డిగ్రీల సెల్సియస్) కు చేరుకుంది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా అత్యాధునిక సాంకేతికతలలో ఇది ఒక ముందడుగుగా భావిస్తున్నారు. కీలకమైన క్వాంటం హార్డ్‌వేర్ సామర్థ్యాలను స్వయంగా నిర్మించుకుంటున్న దేశాల సరసన



మనకు స్థానం దక్కింది.క్వాంటమ్ కంప్యూటర్లలో డైల్యూషన్ రిఫ్రిజిరేటర్లు చాలా కీలకం.. క్వాంటమ్ కంప్యూటర్లలో -269 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నిర్వహించేందుకు వీటిని విని యోగిస్తారు. వీటిలో హీలియం-3, హీలియం-4 వాయువుల్ని వాడతారు. అప్పుడు ఉష్ణోగ్రతను -269 డిగ్రీల వరకు తగ్గించవచ్చు అంటున్నారు.భారతదేశంలోనే క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు అవసరమైన భాగాలలో దాదాపు 85 శాతాన్ని అభివృద్ధి చేయవచ్చని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, స్టార్టప్‌లు, ఇండస్ట్రీ లీడర్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతిపాదనల్ని సమర్పించగా.. 2025 సెప్టెంబర్‌లో ఈ ప్రయత్నం ప్రారంభమైంది. స్వదేశీ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్ 4 కెల్విన్ (-269 డిగ్రీల సెల్సియస్) కు చేరుకోవడం సాంకేతికపరంగా కీలకమైన మైలురాయి. 4 కెల్విన్ వద్ద పనిచేయడం వల్ల ఇకపై అత్యాధునిక పరికరాల ైనసూపర్‌కండక్టింగ్ పరికరాలు, క్రయోజెనిక్ ఎలక్ట్రానిక్స్, సింగిల్-ఫోటాన్ డిటెక్టర్లు, మైక్రోవేవ్ వ్యవస్థలు, క్వాంటం కమ్యూనికేషన్ వంటి పరీక్షించే అవకాశం ఉంది. డైల్యూషన్ రిఫ్రిజిరేటర్ క్వాంటమ్ కంప్యూటర్లు పని చేయడానికి అవసరమైన అత్యంత చల్లటి వాతావరణాన్ని సృష్టించే ప్రత్యేక పరికరం. ఇకపై ఈ టెక్నాలజీ కోసం విదేశాలపై ఉండదు.

## 'హర్మూజ్ మీ క్యాసినో కాదు'

### ట్రంప్ బెదిరింపులకు ఇచ్చిపడేసిన ఇరాన్



**అమెరికా:** లెబనాన్‌లో కాల్పుల విరమణ కూడా ఇందులో భాగమే అయినా... బెంజిమిన్ నెతన్యాహు మాత్రం తగ్గడం లేదు. ట్రంప్ హెచ్చరికలను కూడా ఆయన పెడచెవిని పెడుతున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ హర్మూజ్ జల సంధిని ఇరాన్ మూసివేయడంతో అగ్రం ాజ్యాధినేత అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. తక్షణమే జల సంధిని తెరవాలని లేకుంటే ఇరాన్ ఉండదని ఆయన బెదిరింపులకు దిగారు. దీనిపై ఇరాన్ చట్టసభ నేత ఘాటుగానే బదులిస్తూ.. ఇది మీ క్యాసినో కాదని స్పష్టం చేశారు.ఇజ్రాయెల్‌పై దాడుల విషయంలో హెజ్బొల్లాను నిలువరించాలని, లేకుంటే భీకరదాడులు చేస్తామని ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరించిన విషయం తెలిసిందే. ట్రంప్ కవ్వింపులపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిటీ ఛైర్మన్ ఇబ్రహీం అజీజి ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. "మీరు బెదిరిస్తాం.. మేం చర్యలు తీసుకుంటాం.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ జలంధర్ రెడ్డిని సన్మానించిన బీఎస్పీ నాయకులు



**మేడ్చల్ :** మల్కాజిగిరి జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ జలంధర్ రెడ్డిని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రవీంద్ర నాయక్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మల్లెపోగు విజయరాజ్, ఈసీ సభ్యులు సుక్య దయానంద్, మేడ్చల్--ఉప్పల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ బోడుపుల్ సరీల్, విజయకుమార్, పెద్ది రవికాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. సీఐ జలంధర్ రెడ్డి ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ జలంధర్ రెడ్డి నాయకులతో కాసేపు ముచ్చటించి వారి అభినందనలు స్వీకరించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## అవగాహన కల్పిస్తున్న మాజీ వార్డు సభ్యులు బిజ్జ శ్రీనివాస్



**ఘట్కేసర్ :** ఘట్కేసర్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై మాజీ వార్డు సభ్యులు బిజ్జ శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అవసరం, ఓటరు జాబితాలో పేర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను ప్రజలకు వివరించారు. ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచిం చారు .ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అందరూకార్యక్రమానికి సహకరించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని మాజీ వార్డు సభ్యులు బిజ్జ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**– చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ క్లియరెన్స్ పనుల కారణం**

**ఆదాబ్ సైబరాబాద్, భాగ్యనగర్ కాలనీ :** ప్రజల భద్రత, ప్రమాదాల నివారణతో పాటు విద్యుత్ సరఫరా వ్యవస్థ విశ్వసనీయతను మెరుగుప రిచేందుకు నిర్వహించే చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ ప్రూనింగ్), విద్యుత్ లైన్ క్లియరెన్స్ పనుల నేపథ్యంలో జూన్ 23, 2026న భాగ్యనగర్ విద్యుత్ విభాగ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికా రులు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 33/11 కేవీ హెచ్‌ఎంటీ హిల్స్ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా అయ్యే 11 కేవీ పోలీస్ స్టేషన్ ఫీడర్ పరిధిలో పనులు చేపట్టనున్నారు. దీంతో అడ్డగుట్ట, సమతా నగర్, జలవాయు విహార్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు 33/11 కేవీ కేపీహెచ్‌బీ సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ శాతవాహన ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ కారణంగా అడ్డగుట్ట రోడ్ నంబర్లు 1 నుంచి 9 వరకు ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనుంది. ఈ పనుల వల్ల వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి విద్యుత్ శాఖ చింతిస్తున్నట్లు ఏఈ/ఓపీ భాగ్యనగర్ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక

**– నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షల వెల్లువ**



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సూరారం గ్రామంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
వేడుకల్లో భాగంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైలం యాదవ్, ఎరుకల రాజు, జిమ్ వేణు, గజానంద్, పృథ్వి, బబన్, విక్కీ రెడ్డి, జోషఫ్, కిరణ్, అనుదీప్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులతో కలిసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

## జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**– మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్యక్రమం**
**– పోటీలో పాల్గొనే జట్టు 24 జూన్ లోపు పేరు నమోదు చేయాకోవలని కోరిన**
**– జీడిమెట్ల ఇంస్పెక్టర్ గడ్డం మల్లేష్**




**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గడ్డం మల్లేష్ తెలిపారు. "క్రీడలకు అవును... మాదకద్రవ్యాలకు కాదు" అనే నినాదంతో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.
ఈ వాలీబాల్ పోటీలు జూన్ 25, 2026 (బుధవారం) ఉదయం 9 గంటల నుంచి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించబడనున్నాయి. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే పౌరులు పోటీల్లో పాల్గొనడంతో పాటు వీక్షించేందుకు ఆహ్వానితులని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలిచిన వారు స్థానిక నివాస ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు ప్రతిని సమర్పించాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే వారికే పోటీల్లో పాల్గొనే అర్హత ఉంటుందని స్పష్టం చేశారు. జట్ల వారీగా ఎంట్రీలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పోటీలకు నమోదు చేసుకునే చివరి తేదీ జూన్ 24, 2026 సాయంత్రం 6 గంటల వరకు అని తెలిపారు. పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం దశరథ్ (9032324504) ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మొగ్గుచూపి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత జీడిమెట్ల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. "క్రీడల్లో పాల్గొనండి, ప్రోత్సహించండి, మాదకద్రవ్య రహి త సమాజం కోసం సందేశాన్ని విస్తరించండి"ద అని ఆయన అన్నారు.

## ట్రామడాల్ టాబ్లెట్ల అక్రమ విక్రయాల గుట్టురట్టు..

**– సురారంలో నలుగురు అరెస్ట్**



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మత్తు మందుల అక్రమ విక్రయాలు, వినియోగంపై నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. కుత్బుల్లాపూర్ ఎస్‌వోటీ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు సూరారం ప్రాంతంలోని శ్రీ బాలాజీ మెడికల్ షాప్‌పై దాడి నిర్వహించి ఈ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. పోలీసులు మెడికల్ షాప్ యజమానితో పాటు ట్రామడాల్‌కు బానిసైన ముగ్గురు వినియోగ దారులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి మొత్తం రూ.27 వేల విలువైన ట్రామడాల్, టాపెంటడాల్ టాబ్లెట్లు, ఇంజెక్షన్లు, సిరంజిలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 150 టాపెంటడాల్ 100 ఎంజీ టాబ్లెట్లు, 60 అల్ట్రాటాబ్ టాబ్లెట్లు, 30 అల్ట్రా కింగ్ టాబ్లెట్లు, 5 ట్రామజాక్ ఇంజెక్షన్లు, ఒక లిగ్నాక్స్ ఇంజెక్షన్, మూడు సిరంజిలు ఉన్నాయి. విచారణలో మెడికల్ షాప్ యజమాని షెడ్యూల్-హెచ్, షెడ్యూల్-హెచ్1 కేటగిరీకి చెందిన మందులను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే మత్తు పదార్థాలకు బానిసైన వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక్కో టాబ్లెట్‌ను రూ.100కు, ఒక్కో ఇంజెక్షన్‌ను రూ.500కు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. పట్టుబడిన వినియోగదారులు శ్రీ బాలాజీ మెడికల్ షాప్ నుంచి ప్రిస్క్రిప్షన్ లేకుండా ట్రామడాల్ టాబ్లెట్లు, ఇంజెక్షన్లు కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వారు టాబ్లెట్లను నీటిలో కరిగించి ఇన్సులిన్ సిరంజిల ద్వారా నేరుగా శరీరంలోకి ఇంజెక్ట్ చేసుకునేవారని విచారణలో తేలింది. ఈ కేసుకు సంబంధించిన నిందితులు, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి దర్యాప్తు నిమిత్తం సూరారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. మత్తు మందుల అక్రమ విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు హెచ్చరించారు.

## చార్మినార్‌లో కల్తీ ఫాస్ట్ ఫుడ్ గోదాముపై హెచ్-ఫాస్ట్ దాడి

**– 110 కిలోల ఫ్రైడ్ చికెన్, 90 లీటర్ల వంట నూనె స్వాధీనం ఇద్దరు అదుపులో**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** ఆహార కల్తీ, అసురక్షిత ఆహార తయారీపై నిఘా కొనసాగిస్తున్న హెచ్-ఫాస్ట్ బృందం చార్మినార్‌లోని ఓ అక్రమ ఫాస్ట్ ఫుడ్ గోదాముపై ఆకస్మిక దాడి నిర్వహించింది. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి నిర్వహించిన ఈ తనిఖీల్లో భారీగా కల్తీ ఆహార పదార్థాలు, నిషేధిత రంగులు స్వాధీనం చేసుకున్నారు. హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పంచ్ మొహల్లా, న్యూ లాడ్ బజార్ ప్రాంతంలో ఉన్న 'మెసర్స్ అల్ అక్బర్ ఫాస్ట్ ఫుడ్ అండ్ గోడౌన్' లో ఆహార పదార్థాలను అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేసి నిల్వ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్నట్లు, నిషేధిత కృత్రిమ ఆహార రంగులను ఉపయోగిస్తున్నట్లు, పదే పదే వాడిన వంట నూనెను మళ్లీ వినియోగిస్తున్నట్లు బయటపడింది. అలాగే నీటి నాణ్యత ధృవీకరణ లేకపోవడం, కీటక నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి. స్వాధీనం చేసినవి110 కిలోల తయారు చేసిన ఫ్రైడ్ చికెన్15 లీటర్ల చొప్పున 6 టిన్నుల వంట నూనె (మొత్తం 90 లీటర్లు)నిషేధిత కృత్రిమ ఆహార రంగులుఇతర ఆహార తయారీ సామగ్రిఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు బాధ్యులను అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసిన వస్తువులను హుస్సేనీఆలం పోలీసులకు అప్పగించారు. ప్రజారోగ్యానికి ముప్పుఇలాంటి కల్తీ, అపరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, జీర్ణ సంబంధ వ్యాధులు, అలర్జీలు, కాలేయ సమస్యలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. కేసు నమోదుఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006తో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రజలకు హెచ్చరికలైసెన్స్ పొందిన సంస్థల నుంచే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని, అనుమానాస్పద ఆహార విక్రయాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ సిటీ పోలీసులు సూచించారు. ఫిర్యాదుల కోసం 8712661212 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనం

**– మహిళల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం : బండి రమేష్**



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారతకు పెద్దపీట వేస్తోందని తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి కానుక -- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు 70 వేల మంది మహిళలకు ముఖ్యమంత్రి కానుకగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పిడికిటి గోపాల్ చౌదరి, కిలారు శ్రీనివాస్, రంగమోహన్, రజిత, కల్పన, వాణి, సుజాత, వనజ, జ్యోతి, రజిని, మైఖేల్, బాబ్జి, రమణ, వాసు, బొచ్చు మల్లి, తమ్మినేని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**– జూలై 2న భూ పోరాటం**
**– ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్న నరేష్ ప్రజాపతి**







**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే ఉద్యమకారుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని టీఆర్ఎస్ జీహెచ్ఎంసీ ఉద్యమకారుల ఇన్‌చార్జ్ నరేష్ ప్రజాపతి హెచ్చరించారు. జూలై 2న ఉప్పల్ బాగాయత్‌లో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాటం కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నరేష్ ప్రజాపతి మాట్లాడుతూ, ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తక్కువ అంచనా వేస్తున్న ప్రభుత్వానికి భూ పోరాటం ద్వారా గట్టి సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మరో మిలియన్ మార్చ్‌ను తలపించేలా ఉప్పల్ బాగాయత్‌లో జరగనున్న భూ పోరాటాన్ని విజయవంతం చేసి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అడుగులు వేయాలని, అమరవీరుల ఆశయాలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ తెలంగాణ ఉద్యమ కారుల భూ పోరాటం కార్యక్రమం ఇన్‌చార్జ్ నరేష్ ప్రజాపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ బాధ్యులు ఎత్తారి మారయ్య, పడాల మనోజ్ గౌడ్ పాల్గొని ఉద్యమకా రులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ నాయకులు మల్లారి అనిల్ కుమార్, రామగిరి ప్రకాష్, బీరకాయల మధుసూదన్, రాజలింగం, సంధ్యారెడ్డి, శీలం వీరేందర్, సీతారాం, నవీన్, రామ్‌కోటి, కొప్పుల అర్జున్, బెంజమిన్, శ్రీనివాస్ యాదవ్, సోనీదేవి, రాజు, సమీర్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సినిమా డైలాగులు మానుకోవాలి.



**భువనగిరి, జూన్ 22 :** తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ) ఓ విజన్‌తో ముందుకెళుతుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి () తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌తో విద్య, వైద్యం, రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు పోతున్నారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డిపై బావ, బామ్మర్దులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు(సోమవారం) భువనగిరిలో ఎంపీ చామల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి సినిమా వాళ్లతో అంటకాగి సినిమా మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయంలో సినిమా మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.ప్రజల జీవితాలు కేటీఆర్‌కు సినిమాలాగా కనపడుతున్నాయా..? అని కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన సూపర్ హిట్ అనుకుంటున్నారా...? అని ప్రశ్నించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మిగులు రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన షోలే సినిమా కాదని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలన గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించి క్రాప్ డైవర్షన్‌పై అవగాహన కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ధాన్యం అత్యధిక దిగుబడి వస్తే కేంద్ర ప్రభుత్వం ఎందుకు తెలంగాణ వడ్లు కొనడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారని తెలిపారు.మెట్రో ఫెజ్- 2 కోసం సంప్రదింపులు చేసి ఎల్ అండ్‌టీకి ఎగ్జిట్ ఇచ్చారని.. మెట్రో ఫెజ్ -2ను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. మెట్రో ఫెజ్ 2-పై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మెట్రో ఫెజ్ 2 -పై కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ ఇప్పించాలని.. కలిసి అభివృద్ధిలో ముందుకు పోదామని సీఎం అంటున్నారని అన్నారు. కేటీఆర్ బాధ్యతతో ప్రజల కోణంలో మాట్లాడాలని హితవు పలికారు. హైడ్రా పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. హైడ్రా హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకంగా మారిందని తెలిపారు. నాళాలు కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టాలని హైడ్రతెలంగాణ వడ్లు కొనడం లేదని కేంద్ర మంత్రిా భావిస్తోందా...? అని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరం ముంపునకు గురికాకుండా హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. బీజేపీ ఓట్ చోరీ, సీట్ చోరీ గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై చిత్తశుద్ధి లేని మాటలు మాట్లాడుతున్నారని కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ టూరిజం శాఖ



**యాదాద్రి, జూన్ 22:** చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. (సోమవారం) ఉదయం భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరిత్ర తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మూడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా, కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరిలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన టూరిజం శాఖను దేశంలో నంబర్ వన్‌గా గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో చారిత్రక కట్టడాలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. నెలకు రెండు రోజులైనా టూరిజానికి సమయం కేటాయించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యాటక స్థలాలకు వెళ్తే ప్రజల ఆలోచనా విధానం మారుతుందని... అనేక మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# మెట్రో ఫేజ్-2, నిధులపై కేంద్రంతో తేల్చుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, జూన్ 22 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ఢిల్లీలో (సోమవారం) పర్యటిస్తున్నారు. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే సీఎం ఉండనున్నారు. పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. మెట్రో ఫేజ్-1 రీఫైనాన్సింగ్ వివాదంపై కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు సీఎం సిద్ధమయ్యారు. మెట్రో ఫేజ్-2 విస్తరణ సమస్యలపై కేంద్రమంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. ఐఆర్ఎఫ్సీ లోన్ విడుదల జాప్యంపై ప్రత్యక్ష చర్చలకు సీఎం సిద్ధం కానున్నారు.శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ సహా మెట్రో విస్తరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోటా మరో 20 లక్షల టన్నులు పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేయనున్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా ముందస్తు సరఫరా కోరనున్నారు. రామగుండం యూరియా ఉత్పత్తి మొత్తాన్ని తెలంగాణకే కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రాయదుర్గం భూముల వ్యవహా రంలో ఎస్‌బీఐ తీరుపై కేంద్రానికి ఫిర్యాదు చేయనున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి, ఆర్బీఐ గవర్నర్ దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లనున్నారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, శాఖల మార్పులపై హైకమాండ్‌తో చర్చించే అవకాశాలు ఉన్నాయి. ప్రయోజనాల కోసం కేంద్రంపైసీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడి పెంచనున్నారు.

# వాహనాల తనిఖీ సమయంలో దూసుకొచ్చిన లారీ భూపాలపల్లి డీటీవో మృతి



**భూపాలపల్లి::** వాహనాల తనిఖీ సమయంలో లారీ ఢీకొని డీటీవో మృతి చెందారు. భూపాలపల్లి జిల్లా గణ పురం మండలం చెల్పూరు శివారులో ఆర్టీవో కార్యాలయం ముందు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఇదే సమయంలో అతివేగంతో అదుపుతప్పిన ఓ బొగ్గు లారీ డీటీవో వెంకన్నపైకి దూసుకొచ్చింది. నడుము పైనుంచి లారీ వెళ్లడంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని భూపాలపల్లి ప్రభుత్వా స్పత్రికి తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది : భూపాలపల్లి రోడ్డు ప్రమాదంలో డీటీవో వెంకన్న మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. వెంకన్న కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రమాదం వెనక దాగిన నిజాన్ని వెలికితీయాలి : భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న ప్రమాదం వెనక దాగిన నిజాన్ని వెలికితీయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులను బెదిరిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక మాఫియా, బొగ్గు మాఫియా వివరాలను బయటపెట్టాలని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. డీటీవో వెంకన్న మరణం వెనక ఉన్న వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. ఇసుక, బొగ్గు మాఫియాలకు అడ్డొస్తే లారీలతో తొక్కించి చంపిస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు." భూపాలపల్లి డీటీవో వెంకన్న మృతి వెనక వాస్తవాలను ప్రజల ముందుంచాలి. వెంకన్న మృతి వెనక దాగిన నిజాన్ని వెలికితీయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక, బొగ్గు మాఫియా వివరాలు బయటపెట్టాలి. సమగ్ర విచారణ జరిపి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" - హరీశ్ రావు ట్వీట్?అధికారులకు తగిన భద్రత కల్పించాలి : డీటీవో వెంకన్న మృతిపై నిష్పక్షపాత విచారణ జరపాలని, ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా కట్టడికి చర్యలు చేపట్టాలని, తనిఖీలు నిర్వహించే అధికారులకు తగిన భద్రత కల్పించాలని కోరారు. డీటీవో వెంకన్న కుటుంబానికి తగిన పరిహారం ఇవ్వాలని, వెంకన్న కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉద్యోగుల జేఏసీ తరఫున వెంకన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# కొత్తగా 'కొండల్ రెడ్డి బ్యాంక్' అని పెడ్తడో ఏమో



**హైదరాబాద్:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చింది. రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్ని తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది.ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ పైసలు. ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు.

# 'షీర్‌వాల్' పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం - రెండో విడతలో పూరిళ్లకే అధిక ప్రాధాన్యం



**హైదరాబాద్, జూన్ 22 :**ప్రతి మధ్యతరగతి, పేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్? ప్రభు త్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొ చ్చింది. ఈ పథకం ద్వారా వారంతా పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు సహాయ పడుతోంది. దీంట్లో భాగంగానే మొదట విడత ఇళ్లు మంజూరు చేశారు. దానికి అనుగుణంగా విడతల వారిగా నిధులను కేటాయిస్తున్నారు. ప్రస్తుతం రెండో విడత ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సిద్ధమైతుంది. దీంట్లో ప్రధానంగా గుడిసెలలో నివసించేవారినే లక్ష్యంగా తీసుకోనుంది. అలాగే వీరికి 'షీర్‌వాల్' టెక్నాలజీ పద్ధతిలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టేందుకు ఏర్పాటు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 24వేల పూరిళ్లు : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఆ క్రమంలో పూరిళ్లలో నివసిస్తున్న వారిని గుర్తించారు. అప్పుడు ప్రాథమికంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది పూరి గుడిసెల్లో నివసిస్తున్నట్లు తేలింది.

# ఇంటి నుంచి పారిపోయిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు




**హైదరాబాద్:** ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలు కూడా పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏదైనా విషయంలో తల్లిదండ్రు ు మందలిస్తే చాలు.. వారు కఠిన చర్యలకు పాల్పడుతున్నారు. వారికి వారే ఆత్మహత్యలు చేసుకోవడం.. లేదంటే తల్లిదండ్రులను చంపేందుకు కూడా వెనుకాడటం లేదు. ఇక మరీ ముఖ్యంగా ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల ప్రపంచం కావడంతో.. పిల్లలను ఫోన్లకు అతుక్కుపోతున్నారు. అరచేతిలో ఫోన్ లేకపోతే పిచ్చోళ్ల లాగా మారిపోతున్నారు. వద్దని వారిస్తే వినకుండా తిరగబడుతున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ వ్యసనం కాస్తా వారికి కంటి చూపు, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. అయితే తాజాగా ఈ స్మార్ట్‌ఫోన్ కారణంగా ఓ కుటుంబం.. తీవ్ర ఆందోళనలో పడింది.ఫోన్ ఎక్కువగా చూస్తున్నారని ముగ్గురు బిడ్డలను వారి తల్లి తిట్టింది. దీంతో తమ తల్లి పోరు భరించలేక ఆ ముగ్గురు మైనర్ బాలికలు.. ఇంట్లో నుంచి పారిపోయారు. హైదరాబాద్ పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన ముగ్గురు మైనర్ అక్కాచెల్లెళ్లు.. తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్లిపోవడంతో వారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. చెప్పా పెట్టకుండా ముగ్గురు కుమార్తెలు కనిపించకపోవడంతో ఆ తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. ఎంతకూ కనిపించకపోవడంతో పోలీసుల వద్దకు వెళ్లారు.

# మైనంపల్లిని వెంటనే పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలి.




**భూపాలపల్లి:**కాంగ్రెస్ పాలనలో ప్రశ్నిస్తే, అడిగితే , మాట్లాడితే భౌతిక దాడులు చేస్తున్నారని.. విసునూరి రాంచంద్రారెడ్డి వారసుడు రేవంత్ రెడ్డి అని కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బాలరాజు యాదవ్ మాట్లాడుతూ.. భూపాలపల్లిలో ఋూ వెంకన్నను లారీలతో తొక్కించి చంపేశారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పింది, అసమర్థ, పనికిరాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మైనంపల్లి హనుమతురావుకు పిచ్చిపట్టి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతుండు. ప్రజల్లో పేరున్న నాయకుడు కేటీఆర్, ఏడాదిలోనే సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలిచాడు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. ఆ తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో 68,219 ఓట్ల మెజార్టీతో గెలిచిన నాయకుడు కేటీఆర్. మైనంపల్లి హనుమతురావు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడన్నారు.ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు..మైనంపల్లి హనుమతురావు పైన కేసు నమోదు చెయ్యకుండా పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కేసీఆర్ స్ఫూర్తితో కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజలకు కోసం పని చేస్తున్న కేటీఆర్‌ను ఊసరవెల్లి లాంటి హనుమంతరావు ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని బాలరాజు యాదవ్ హెచ్చరించారు. రాజకీయ బిక్ష కోసం కేటీఆర్ కాళ్లు పట్టుకున్న వ్యక్తి హనుమంతురావు. ఖబడ్దార్ మైనంపల్లి హనుమతురావు, ఇంకోసారి కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. ఈ మధ్య కాలంలో వచ్చిన సర్వేలో ఇప్పుడు మాట్లాడే నాయకులు ఓడిపోతున్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సైనికులుగా మారి ఒక్కొకరి తుక్కు వదలగొడుతామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంకోసారి ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు. 1983 నుంచి కేసీఆర్ హయాం వరకు కేబినెట్ లో యాదవులు మంత్రులుగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో యాదవ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు. మోసపూరిత హామీలతో ఈ ప్రభుత్వం యాదవులను మోసం చేసింది. 7 వేల కోట్ల రూపాయలు కేసీఆర్ హయాంలో గొల్ల కురుమల కోసం ఖర్చు చేశాం. బీర్ల ఐలయ్య యాదవ్ యాదవ సామాజిక వర్గం కోసం పనిచేయడం లేదు. ముఖ్యమంత్రి ఢిల్లీకి తిరిగితే, మా నాయకులు గల్లీలో తిరుగుతున్నారన్నారు బాలరాజు యాదవ్.మేనక గాంధీ కాంగ్రెస్ లో ఎందుకు లేరు..?అర్జెంట్ గా మైనంపల్లి హనుమంతురావును పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలి. దీజ డిక్లరేషన్ కు సిద్ధ రామయ్యను తీసుకొచ్చి ఆయన గొంతు కోశారు. సిద్ధిపేట, సిరిసిల్ల తరువాత , మైనంపల్లి హనుమతురావు ముందు మల్కాజ్ గిరి గెలవాలి. గూట్లో రాయి తియ్యలేనోడు, ఏట్లో రాయితీస్తా అంటే ఎలా. .. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లడం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. మరి ఇందిరాగాంధీ కోడలు మేనక గాంధీ కాంగ్రెస్ లో ఎందుకు లేరు..? బయటకు వెళ్లి పార్టీ ఎందుకు పెట్టుకున్నారు .. ఆమె కొడుకు వరుణ్ గాంధీ బీజేపీలో ఎందుకు ఉన్నారు? .. రేవంత్ తన సొంత పార్టీ కలవడం లేదు.. టీడీపీ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకే అపాయింట్ మెంట్ ఇస్తున్నారు.

## ఏపీ స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీని




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ బదిలీకి కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. యువజన, అభ్యుదయ, పర్యాటక ల సాంస్కృతిక శాఖ పరిధి నుంచి సైన్స్, టెక్నాలజీ ల ఇన్నోవేషన్ శాఖకు అకాడమీని బదిలీ చేసింది. అకాడమీ సమర్థవంతమైన నిర్వహణ, మెరుగైన సమన్వయమే లక్ష్యంగా ఈ నిర్ణయాన్ని సీఎం చంద్రబాబు సర్కార్ తీసుకుంది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 73ని జారీ చేసింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమావళి-2018 రెండో షెడ్యూల్‌లో సవరణలు చేసింది.తదుపరి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తాజా ఆదేశాలతో పరిశోధన, ఆవిష్కరణలకు సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ మరింత ఊతమివ్వనుంది. శాఖల మధ్య సమన్వయం పెంపుతో అకాడమీ పని తీరు మెరుగుపడుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పరిపాలనా పునర్వ్యవస్థీకరణ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

## ఆధ్యాత్మిక, సనాతన పరిరక్షణ కేంద్రాలుగా ఆలయాలు

**అమరావతి, జూన్ 22:** రెండేళ్ల పాలన గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలనేది ముఖ్యమంత్రి అభిమతమని.. దానిలో భాగంగా వరుస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో రెండు సంవత్సరాల ప్రగతిపై ఆనం మాట్లాడుతూ.. 2019-24 మధ్య రాష్ట్రంలో విచ్ఛిన్నకరమైన వాతావరణం ఉందని విమర్శించారు. దేవాలయాలు సమాజంలో భాగమనే విషయాన్ని నాడు మర్చిపోయారని మండిపడ్డారు. 2024లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభించాలని భావించినప్పుడు అప్పటికే భక్తులు, హిందూ బంధువులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదం, దుర్గమ్మ క్షేత్రంలో వెండిసింహాలు మాయం, అంతర్వేదిలో రథం దగ్ధం వంటి అనేక సంఘటనలు నాడు జరిగాయని గుర్తుచేశారు. నాడు ఆ ప్రభుత్వం కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదని ఆగ్రహం వ్యక్తం



చేశారు.టీటీడీతో పాటు అన్ని దేవాలయాలను ప్రక్షాళన చేయడంతో పాటు వైదికంగా ముందుకు తీసుకెళ్లడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి సూచనలు, సలహాలతో అత్యంత పవిత్రమైన ఆలోచనతో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆధ్యాత్మిక, సనాతన పరిరక్షణ కేంద్రాలుగా అనేక ఆలయాలను తీసుకువచ్చామని తెలిపారు. ఆదాయం తక్కువ ఉన్న ఆలయాల్లో దీపం వెలిగించే పరిస్థితి నాడు లేదని.. దీంతో ఆయా ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రతినెలా పదివేల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. 692 ఆలయాల్లో పనులను ప్రారంభించామని.. కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు సమకూర్చుతున్నామని చెప్పారు. టీటీడీ సౌలభ్యంతో రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా భజన మందిరాలు నిర్మాణం చేయాలని నిర్ణయించామన్నారు.దేవాదాయ శాఖలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. మన మిత్రా వాట్సాప్ గ్రూప్ ద్వారా అనేక సేవలు దర్శనం, ప్రసాదాలు, వసతి కల్పన చేస్తున్నామన్నారు. అంతా ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయడంతో భగవంతుడి పేరుతో చేసే మోసాలను చాలా వరకూ తగ్గించగలిగామని చెప్పారు. డిజిటల్ వ్యవస్థతో దేవాలయ సేవల పట్ల ప్రజలకు నమ్మకం మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చాక 970 ధర్మకర్తల మండలిలను నియమించామని తెలిపారు. 449 ఆలయాలకు పాలకమండలిని నియమించాలన్నారు. రాబోయే రోజుల్లో 65 ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారని ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ఎత్తిపోతల నిర్వహణను గాలికొదిలేసిన జలవనరుల శాఖ

ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎత్తిపోతల పథకాల నిర్వహణ పూర్తిగా అటకెక్కింది. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన ఈ పథకాలను జలవనరులశాఖ గాలికి వదిలేసింది. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈ ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు నోచుకోకపోవడం రైతులను అవస్థలకు గురిచేస్తోంది. పూర్తిగా మెట్టప్రాంతమైన ఎన్టీఆర్ జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకాలను అటు కాలువల పనులతోనే సమాంతరంగా చేపట్టి మరమ్మతులు పూర్తిచేసి ఖరీఫ్ నాటికి అందుబాటులోకి తీసుకురావాల్సి ఉండగా ఆ దిశగా అటు అధికారులు, ఇటు ప్రభుత్వం ఆలోచించలేదు. ఇప్పటికప్పుడు పనులు ప్రారంభించినా ఈ ఖరీఫ్ లో సాగు పనులు ప్రారంభమయ్యే నాటికి నీళ్లు అందే పరిస్థితి కనిపించడంలేదు.ఎత్తిపోతల పథకాలు పూర్తిగా నిర్వీర్యం : ఎత్తిపోతల పథకాల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం నెలకొంది. అడుగడుగునా ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. వైఎస్సార్ సీపీ నిర్లక్ష్యం చేసిన పథకాలను సంస్కరిస్తామని రెండేళ్ల క్రితం పాలకులు చెప్పినా పనులు మాత్రం ప్రతిపాదనలు దాటడంలేదు. దీంతో 1.30 లక్షల ఎకరాల్లోని వేలాది మంది రైతులు



సాగునీరు లేక అవస్థలు పడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు, విజయవాడ గ్రామీణ మండలాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి.నందిగామ, జగ్గయ్యపేట పరిధిలో 30వేల ఎకరాలకు పైగా నీరందించే వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మూలకు చేరింది. ఇందులో నీటి సరఫరా చేసే నాలుగు మోటర్లు మూలకు చేరాయి. పైపు లైన్లు అనేక చోట్ల పగిలిపోయాయి. నందిగామ మండలం మాగల్లు, కొణతమాత్మకూరు పథకాలు ఎందకూ కొరగాకుండా పోయాయి. వీటి ద్వారా వెయ్యి ఎకరాలకు పైగా సాగు నీరు అందుతుంది. మాగల్లు పథకంలో మోటార్లు పూర్తిగా పాడయ్యాయి. కొణతమాత్మకూరులో కిలోమీటరు మేర పైపు గల్లంతైంది.మరమ్మతుల కోసం రూ.4.05 కోట్ల ప్రతిపాదనలు : ఇబ్రహీంపట్నం, మైలవరం, జి.కొండూరు, విజయవాడ గ్రామీణలో 13.5 వేల ఎకరాలకు ఆధారమైన తారకరామ ఎత్తిపోతల పథకం నిర్వీర్యమైంది. మొత్తం 15 మోటార్లలో మూడు కూడా పని చేయటం లేదు. దీని మరమ్మతుల కోసం అధికారులు రూ.4.05 కోట్ల ప్రతిపాదనలు పెట్టినా ఇప్పటికీ నయా పైసా రాలేదు. చందర్లపాడు మండలంలోని పోపూరు, కాసరబాద, కుక్కునూరు, కొడవటికల్లు, పున్నవల్లి వెలదికొత్తపాలెం, చింతలపాడు-2, ఏటూరు, కంచికచర్లలోని మున్నలూరు, మొగులూరు పథకాలకు కృష్ణా నది ఉధృతంగా ఉంటేనే నీరు అందుతుంది. నీటి పాయను ఈ పథకాల దిశగా మళ్లించాల్సి ఉన్నా పట్టించుకోవటం లేదు.మరమ్మతులకు రూ.61 కోట్లు అవసరం : ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొత్తం ఎత్తిపోతల పథకాలు 137 కాగా ఈ పథకాల ద్వారా మొత్తం లక్షా 30ఎకరాలకు పైగా ఆయకట్టు సాగవుతోంది. ప్రస్తుతం ఈ పథకాల్లో 92 పథకాలు పూర్తిగా దెబ్బతినగా వీటి మరమ్మతులకు రూ.61 కోట్లు అవసరంకానున్నాయి. ఎక్కువ పథకాల్లో మోటార్లు పాడవడం, పైపు లైన్లు పగిలిపోవటం, విద్యుత్తు పరికరాలు మాయం కావటంతో పని చేయటం లేదు. వెంటనే బాగు చేస్తే గాడినపడే అవకాశం ఉన్నా ఏళ్ల తరబడి మూలన పడడంతో ఇప్పుడు మరమ్మతులు చేసినా పని చేస్తాయో లేదో ప్రశ్నార్థకంగా మారింది. కూటమి అధికారం చేపట్టిన వెంటనే అధికాంలు మరమ్మతులకు రూ.61కోట్ల ప్రతిపాదనలు పెట్టారు. ఎన్టీఆర్ జిల్లాలో కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని నీటి సంఘాల నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే నాలుగు సీజన్లు పూర్తికాగా మరో నెల రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. మిగిలిన పథకాలకు సైతం ఇప్పుడు నిధులు వచ్చినా పనులు పూర్తై నీళ్లు అందించే అవకాశం కనిపించడం లేదు.

## న్యాయం చేయండి.. పల్లా శ్రీనివాస్‌ను కలిసిన టెకీ గాయత్రి తల్లి

**విశాఖపట్నం, జూన్ 22:** విశాఖకు చెందిన టెకీ రాధాగాయత్రి మృతి కేసులో న్యాయం కోసం కుటుంబసభ్యులు పోరాడుతున్నారు. (సోమవారం) ఉదయం టీడీపీ ఎమ్మెల్యే శ్రీని వాసరావును గాయత్రి తల్లి సత్యవతి కలిశారు. ఈ సందర్భంగా రాధా గాయత్రి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. తమకు న్యా యం



చేయాలని, కూతురి మృతికి కారణమైన దోషులను శిక్షించాలని తల్లి, బంధువులు కోరారు. ఈ కేసు విషయంపై హోం మంత్రి వంగలపూడి అనితతో పల్లా శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు.రాధాగాయత్రి హత్య కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారం అందిస్తామని పల్లా తెలిపారు. టెకీ గాయత్రి హత్య ముస్సోరిలో జరగటంతో కేసు తుది విచారణ హక్కు అక్కడి పోలీసులకే ఉంటుందన్నారు. రాధాగాయత్రి కుటుంబానికి అండగా ఉంటామని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.భర్త శ్రీచరణ్‌తో కలిసి ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీకి వెళ్లిన గాయత్రి ఈనెల 14న అక్కడి హోమ్‌స్టేలో మృతిచెందిన విషయం తెలిసిందే. గాయత్రి ముక్కు నుంచి రక్తం వచ్చినట్లు గుర్తించిన ముస్సోరి పోలీసులు తొలుత అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు. అయితే గాయత్రి తండ్రి ఫిర్యాదుతో భర్త శ్రీచరణ్‌పై అక్కడి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

## రైతులను ఇబ్బంది పెడితే క్రిమినల్ కేసులు



**అమరావతి, జూన్ 22:** రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్-2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ, ఆసోషియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులనే అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవసరమైన మేర కన్నా అధిక ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని మంత్రి చెప్పారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎరువుల బుకింగ్ యాప్ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సహజ వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. సాధ్యమైనంత మేర రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని, అధిక ఎరువుల వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు.ఎమ్ఆర్పీ ధరకే యూరియాను విక్రయించాలని, ఎమ్ఆర్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లకు మంత్రి హెచ్చరిక జారీ చేశారు. యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు.

## బసవతారకం ఆసుపత్రి 25 ఇయర్స్ రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న సీఎం చంద్రబాబు

**హైదరాబాద్:** క్యాన్సర్ మహమ్మారిపై పోరాటంలో పేదవారికి కొండంత అండగా నిలిచిన బసవతారకం ఇండో -అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రజతోత్సవ సంబరాలకు సిద్ధమైంది. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ గత పాతికేళ్లుగా లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఈ వైద్యాలయం నేడు దేశంలోనే అత్యుత్తమ 650 పడకల సమగ్ర క్యాన్సర్ కేర్ సెంటర్‌గా అవతరించింది. ఏడాదికి మూడు లక్షల మంది అవుట్ పేషెంట్లు, తొంభై వేల మంది ఇన్ పేషెంట్లకు పునర్జన్మ ప్రసాదిస్తోంది. సాయంత్రం హైదరాబాద్‌లో వైభవంగా జరగనున్న సిల్వర్ జూబ్లీ వేడుకలకు సీఎం చంద్రబాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు.ప్రపంచ స్థాయి క్యాన్సర్ వైద్య సేవలను తక్కువ ఖర్చుతో, లాభాపేక్ష లేకుండా అందించాలన్న సంకల్పంతో నందమూరి తారక రామారావు 1988లో దీనికి అంకురార్పణ చేశారు. వైద్యరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రవాస భారతీయులు, దాతల సహకారంతో ట్రస్ట్ ఏర్పాటుకు పునాదులు పడగా 2000ల సంవత్సరంలో అప్పటి ప్రధాని




అటల్ బిహారీ వాజ్‌పేయి చేతుల మీదుగా 100 పడకలతో ఆసుపత్రి ప్రారంభమైంది.అనంతరం సేవల విస్తరణకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే ప్రముఖ సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రంగా బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఎదిగింది. సేవాభావం, మానవతా దృక్పథంతో పాతికేళ్లుగా వైద్యసేవలు అందిస్తున్న బసవతారకం ఆసుపత్రి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది రోగులు ఇక్కడ చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ప్రతి ఏటా 3 లక్షల మందికి పైగా అవుట్ పేషెంట్లు, సుమారు 90 వేల మంది ఇన్ పేషెంట్లకు ఆసుపత్రి సేవలందిస్తోంది.ఇప్పటివరకు 8 వేలకుపైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవం తంగా నిర్వహించగా 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు చేశారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రిని ఆశ్రయించే వారిలో 65 శాతం మందికిపైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే. అందించడం వల్ల పేదల ఆసుపత్రిగా బసవతారకం పేరు పొందింది. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్--పీఎం జేఏవైతో పాటు ఇతర ప్రభుత్వ ఆరోగ్య పథకాల పరిధిలోని లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోంది.అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులోకి తేవడంపై ఆసుపత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ప్రస్తుతం సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలతో పాటు రేడియాలజీ, పాథాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, మెడికల్ ఫిజిక్స్, పరిశోధన, అభివృద్ధి విభాగాల్లో నైపుణ్యం కలిగిన వైద్యులు, సాంకేతిక నిపుణులు సేవలందిస్తున్నారు. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ రంగాల్లో 250 మంది నిపుణులైన వైద్యులు రోగులకు సేవచేస్తున్నారు.తల, మెడ, రొమ్ము, సర్వికల్, ప్రొస్టేట్ క్యాన్సర్లతో పాటు వివిధ అవయవాలకు సంబంధించిన క్యాన్సర్లకు సమగ్ర చికిత్సలను ఆసుపత్రిలో అందిస్తున్నారు. నొప్పి నివారణ, సంపూర్ణ సంరక్షణకు ప్రత్యేక పాలియేటివ్ కేర్ యూనిట్‌ను నిర్వహిస్తోంది. క్యాన్సర్ ముందస్తు గుర్తింపు, విస్తృత స్థాయి స్క్రీనింగ్ కార్యక్రమాలు జాతీయ ప్రాధాన్యతగా మారాలన్న లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది. సతీమణి బసవతారకం చివరి కోరిక మేరకు ఈ ఆసుపత్రిని నందమూరి తారక రామారావు మొదలు పెట్టగా ఆయన వారసుడు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆసుపత్రి నిర్వహణను పవిత్ర యజ్ఞంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

## ఇంద్రకీలాద్రి నకిలీ టికెట్లపై సమగ్ర విచారణకు ప్రభుత్వం ఆదేశం

**అమరావతి, జూన్ 22 :**

ఇంద్రకీలాద్రి దేవాలయంలో నకిలీ టికెట్ల వ్యవహారంపై ఏబీఎన్ - కథనాలు ప్రచురించింది. ఈ కథనాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. ఈ అంశంపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. గతంలో సమర్పించిన నివేదికలు పూర్తిస్థాయిలో లేవని భావిస్తున్నామని, అందుకే కొత్తగా విచారణ చేపట్టాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. (సోమవారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఆనం మాట్లాడారు.టికెట్ పంచింగ్ చేయకుండా మోసం చేస్తున్నారు.. కనకదుర్గ దేవాలయంలో నకిలీ టికెట్ల విషయంలో తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం స్పష్టం చేశారు. చాలా ఆలయాల్లో పర్మినెంట్ ఉద్యోగులు ఉండట్లేదని చెప్పుకొచ్చారు. దీంతో అవుట్ సోర్సింగ్‌లో వచ్చే ఉద్యోగులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా ఆన్‌లైన్‌లో టికెట్ పంచింగ్ చేయకుండా




మోసం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి కేసులను సీరియస్‌గా తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో డిజిటలైజ్ పూర్తిగా అయిపోతే ఒకే టికెట్ రిపీటెడ్‌గా రావడం తగ్గిపోతుందని స్పష్టం చేశారు. వాడపల్లిలో కొద్ది మాసాల్లోనే రూ. కోటి నుంచి సుమారు రూ.10 కోట్లకు ఆదాయం పెరిగిందని వివరించారు. కోనసీమ తిరుపతి కింద ఇప్పుడు వాడపల్లి ఉందని... అక్కడ భూమి లేదని చెప్పారు. ఎవరైనా డొనేషన్ చేస్తే మరింతగా అభివృద్ధి చేస్తామని వివరించారు. జగన్ హయాంలో ఆలయాల్లో జరిగిన తప్పిదాలపై ఇచ్చిన రిపోర్టులు సరిగా లేవని.. వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించామని అన్నారు. ఆయా కేసుల్లో వాస్తవాలు నిగ్గుతేల్చాలని కోరామని.. ఇలా రిపోర్టు ఇచ్చిన వారిపైనా విచారణ చేస్తామని స్పష్టం చేశారు.కఠిన చర్యలు..తప్పు చేసిన అధికారులు, బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో ఆలయాల్లో జరిగిన అక్రమాలు, పరిపాలనా లోపాలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని అన్నారు. గతంలో నివేదికలు సమర్పించిన అధికారుల పాత్రపైనా విచారణ చేస్తామని పేర్కొన్నారుదేవాదాయ భూముల రక్షణపై దృష్టి..దేవాదాయ శాఖకు చెందిన భూముల పరిరక్షణపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. గతంలో జమీందారులు, ఇనాందారులు ఆలయాల నిర్వహణ కోసం భూములను కేటాయించేవారని, ప్రస్తుతం అలాంటి ఇనాం భూములు వేల ఎకరాల మేర ఉన్నాయని తెలిపారు.ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం.. ఉన్నాయని మంత్రి ఆనం ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. దేవాదాయ శాఖ రికార్డుల ప్రకారం లక్షల ఎకరాల ఆస్తులు గుర్తించామని, భూముల వివాదాలకు సంబంధించిన సుమారు 2 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## బావిలో పూడిక తీయటానికి దిగి ఇద్దరు - రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు

**ఏలూరు జిల్లా:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో జరిగిన వివిధ ప్రమాద ఘటనల్లో పలువురు మృతి చెందారు. ఏలూరు జిల్లాలో బావిలో పూడిక తీయటానికి దిగిన ఇద్దరు వ్యక్తులు ఊపిరాడక మృతి చెందారు. తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం ఉడుంవారిపల్లి వద్ద సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కడప జిల్లాలో పాపాగ్ని నదిలో అక్రమ ఇసుక తవ్వకాల వల్ల ఏర్పడిన లోతైన గుంత ఇద్దరు అన్నదమ్ముల ప్రాణాలను బలిగొంది.ఏలూరు జిల్లా పోలవరం మండలంలో విషాదం చోటు చేసుకుంది. బావిలో పూడిక తీయటానికి దిగిన ఇద్దరు వ్యక్తులు ఊపిరాడక మృతి చెందారు. ఈ ఘటన నేడు (సోమవారం) జరిగింది.



స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోలవరం గ్రామానికి చెందిన బండి వీర వెంకట్రావు, చిట్టిబాబులు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. పోలవరం గ్రామంలోని నూతనగూడెం వద్ద మునేశ్వరరావు అనే వ్యక్తి ఇంట్లో 40 అడుగులకు పైగా లోతున్న బావి ఉంది.బావిలోపూడికితీసేందుకు వీరిద్దరూ వెళ్లారు.

# భారత్‌కు అమెరికా మరో రక్షణ సహకారం అపాచీ, 777 హోవిట్జర్ల నిర్వహణకు ఆమోదం



**న్యూ ఢిల్లీ :** భారత్‌కు రక్షణ రంగంలో మరో కీలక సహ కారాన్ని అందించేందుకు అమెరికా ముందుకొచ్చింది. భారత సైన్యం వినియోగిస్తున్న అపాచీ యుద్ధ హెలికాప్టర్లు, ఎం777ఏ2 అల్ట్రా –లైట్ హోవిట్జర్లకు అవసరమైన నిర్వహణ, సాంకేతిక సహాయం, విడిభాగాల సరఫరా, శిక్షణ సేవలను అందించనుంది. అందుకోసం మొత్తం 482.2 మిలియన్ డాలర్ల విలువైన సహాయ ప్యాకేజీని అందించనున్నట్లు అమెరికా అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రతిపాదిత ఒప్పందానికి సంబంధించి అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్‌కు అధికారిక సమాచారాన్ని అందించింది. అమెరికా విదేశీ సైనిక విక్రయాల (ఎఫ్‌ఎంఎస్) కార్యక్రమాన్ని నిర్వహించే డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ (డీఎస్‌సీఏ) జూన్ 17న ఈ సర్వీసులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. గత నెల మే 18నే అమెరికా విదేశాంగ శాఖ భారతదేశానికి ఈ సేవలను అందించేందుకు కాంగ్రెస్‌కు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది. దీంతో భారత్ అమ్ములపొదిలోని కీలక ఆయుధాల నిర్వహణ, లాజిస్టిక్స్, శిక్షణ, సాంకేతిక సాయం వంటి వాటికి ఇబ్బంది ఉండదు. ఎం777 హోవిట్జర్లకు 230 మిలియన్ డాలర్ల మద్దతుప్రస్తుతం భారత సైన్యం ఎం777ఏ2 అల్ట్రా- లైట్ హోవిట్జర్లను విస్తృతంగా వినియోగిస్తోంది. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో వేగంగా మోహరించగల సామర్థ్యం ఉండటం వల్ల ఇవి వ్యూహాత్మకంగా కీలకంగా మారాయి. ఈ హోవిట్జర్లకు సంబంధించిన నిర్వహణ, విడిభాగాల, సరఫరా, మరమ్మతులు, సాంకేతిక సాయం, శిక్షణ, ఫీల్డ్ సర్వీస్? ప్రతినిధుల సేవలు, లాజిస్టిక్స్? మద్దతు వంటివి అందిచనుంది. వాటి కోసం సుమారు 230 మిలియన్ డాలర్ల విలువైన సహాయ ప్యాకేజీని అమెరికా ప్రతిపాదించింది. ఈ కార్యక్రమానికి బ్రిటన్‌లోని కుంబ్రియాలో ఉన్న బీఏఈ సిస్టమ్స్ ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది. అపాచీ హెలికాప్టర్లకు 198.2 మిలియన్ డాలర్లు ప్రస్తుతం భారత్ సైన్యం, వైమానిక దళం ఏహెచ్-64ఈ అపాచీ హెలికాప్టర్లను వినియోగిస్తున్నాయి. ఇవి ప్రపంచంలోని అత్యాధునిక దాడి హెలికాప్టర్లలో ఒకటిగా గుర్తింపు పొందాయి. లక్ష్యాలను కచ్చితంగా ధ్వంసం చేయడం, యుద్ధభూమిలో సైన్యానికి మద్దతు అందించడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ఈ హెలికాప్టర్లకు అవసరమైన దీర్ఘకాలిక నిర్వహణ, ఇంజినీరింగ్ సేవలు, సాంకేతిక సాయం, లాజిస్టిక్స్? మద్ద తు, సిబ్బందికి శిక్షణ, సాంకేతిక ప్రతాలు వంటి సేవల కోసం 198.2 మిలియన్ డాలర్ల ప్యాకే జీని అమెరికా ప్రతిపాదించింది. ఈ ఒప్పం దంలో అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు ప్రధాన కాంట్రాక్టర్లుగా వ్యవహరించనున్నాయి. భారత్-అమెరికా వ్యూహాత్మక బంధం మరింత బలోపేతంఈ ప్రతిపాదిత ఒప్పందం ద్వారా భారత్?తో వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని అమెరికా రక్షణ శాఖ పేర్కొంది. ఇండో- పసిఫిక్ ప్రాంతం, దక్షిణాసియాలో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక అభివృద్ధికి భారత్ కీలక భాగస్వామిగా కొనసాగుతోందని అమెరికా అభిప్రాయపడింది. భారత్ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో ఈ సహాయ ప్యాకేజీ కీలక పాత్ర పోషిస్తుందని అమెరికా తెలిపింది. ప్రస్తుతం, భవిష్యత్?లో ఎదురయ్యే భద్రతా సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని తెలిపింది. ఈ ప్రతిపాదిత సేవలు ప్రాంతీయ సైనిక సమతుల్యతను మార్చవని అమెరికా స్పష్టం చేసింది. అలాగే అమెరికా రక్షణ సన్నద్ధతపై కూడా ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదని పేర్కొంది. భారత సాయుధ దళాలు ఈ సేవలు, పరికరాలను సమర్థంగా వినియోగించగలవని అమెరికా విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటీవలి సంవత్సరాల్లో భారత్-అమెరికా రక్షణ సంబంధాలు వేగంగా విస్తరించాయి. అధునాతన యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ఫిరంగులు, సముద్ర భద్రతా వ్యవస్థల కొనుగోళ్లతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సంయుక్త విన్యాసాలు, సమాచార భాగస్వామ్యంలోనూ సన్నిహితంగా పనిచేస్తున్నాయి.

# సభలో 'డీకే-డీకే' నినాదాలు.. కాంగ్రెస్ కార్యకర్తలపై మండిపడ్డ ఖర్గే



**బెంగళూరు:** కాంగ్రెస్ కార్యకర్తలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. సభలో 'డీకే–డీకే' అని నినాదాలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. 'నోరు మూసుకోండి, పనికిమాలిన వాళ్లు' అని మందలించారు. () ఆదివారం కర్ణాటక కాంగ్రెస్ కొత్త రాష్ట్ర అధ్యక్షుడిగా బీకే హరిప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌కు మద్దతుగా కార్యకర్తలు పైకి లేచి 'డీకే–డీకే' అని నినాదాలు చేశారు. కాగా, మల్లికార్జున్ ఖర్గే దీనిపై తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇది పార్టీ కార్యక్రమం అని, ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదని వారికి గుర్తు చేశారు. 'నోరు మూసుకొని కూర్చోండి. దేశమంతా మీ చేతుల్లోనే ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారు. పనికిమాలి న వాళ్లు' అని ఆయన మండిపడ్డారు. 'గుర్తుంచుకోండి.. పార్టీకి క్రమశిక్షణ ఎప్పుడూ అవసరం. ఇక్కడ ఎవరైతే అరుస్తున్నారో, వారి దృశ్యాలు రికార్డవుతాయి. వాటిని పరిశీలించిన తర్వాత నేను క్రమశిక్షణా చర్యలు తీసుకుంటా' అని అన్నారు. మరోవైపు ఖర్గే వ్యాఖ్యల నేపథ్య ంలో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సీఎం డీకే శివకుమార్ పార్టీ కార్యకర్తలను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ఆయన పైకి లేచి నిశ్శబ్దంగా కూర్చోవాలని కార్యకర్తలకు సైగ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అయోధ్య నిధుల కేసు అత్యవసర విచారణకు తిరస్కరించిన అలహాబాద్ హైకోర్టు



**లక్నో:** అయోధ్య రామాలయ నిర్మాణం కోసం సేకరించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై విచారణ చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో పిల్ వేశారు. అయితే తక్షణమే ఈ కేసులో విచారణ అవసరం లేదని అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ పంకజ్ భాటియా, అమితాబ్ కుమారి రాయ్‌తో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఇప్పటికే కోర్టులో చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మిగితా కేసులను పక్కన పెట్టి, రామాలయ నిధుల కేసును విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని కోర్టు చెప్పింది. ఈ కేసులో అత్యవసర పరిస్థితి ఏమీలేదని కోర్టు వెల్లడించింది. లక్నో బెంచ్ ముందు సుమారు 529 కొత్త కేసులు ఉన్నాయి. దాంట్లో అయోధ్య కేసు 393 సీరియల్ నెంబర్‌గా ఉంది. లక్నో బెంచ్ చాలా కేసులను డీల్ చేస్తోందని, ఇప్పుడు అయోధ్య కేసును త్వరితగతిన విచారించాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొన్నది. అయోధ్య ఆలయం నిర్మాణం కోసం సేకరించిన విరాళాలను దుర్వినియోగం చేసిన కేసులో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టిందని అలహాబాద్ హైకోర్టు బెంచ్ పేర్కొన్నది. రామాలయ నిధుల దుర్వినియోగంపై వ్యక్తిగత విచారణ చేపట్టాలని పిటీషనర్ మోహిత్ అశోక్ డిమాండ్ చేశారు. కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) ద్వారా ఆ అంశాన్ని ఆడిట్ చేయించాలని కోరారు.

# శిందే వర్గంలో ఆరుగురు UBT ఎంపీల విలీనానికి టైమ్ ఫిక్స్- మహారాష్ట్ర మంత్రి ప్రకటన



**మహారాష్ట్ర :** శివసేన ఉద్ధవ్ వర్గం నేతల తిరుగుబాటు నేపథ్యంలో శివసేన నేత, మహారాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయిక్ కీలక ప్రకటన చేశారు. ఖదీ సేనకు చెందిన ఆరుగురు రెబెల్ ఎంపీలు ఏక్‌నాథ్ షిందే నేతృత్వంలోని వర్గంలో సోమవారం చేరబోతున్నారని వెల్లడించారు. ఫలితంగా పార్లమెంటులో తమ పార్టీ బలం గణనీయంగా పెరుగుతుందని వివరించారు. ఇప్పటికే ఖదీ సేన రెబెల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు లేఖ సమర్పించారని కూడా ఆయన తెలిపారు. 'సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆరుగురు ఎంపీలు అధికారికంగా శివసేనలో చేరనున్నారు. దీనివల్ల మా ఎంపీల సంఖ్య 7 నుంచి 13కి పెరుగుతుంది. ఇది శివసేన బలాన్ని గణనీయంగా పెంచుతుంది. ఆపరేషన్ టైగర్ ఏడాది పొడవునా 365 రోజులు కొనసాగుతుంది. బాలాసాహెబ్ ఠాక్రే సిద్ధాంతాలను అనుసరించే ఆరుగురు ఎంపీలు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు శివసేనలో చేరుతున్నారు. వారు ఇప్పటికే లోక్‌సభ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. మేము వారికి స్వాగతం పలుకుతున్నాం. అటు సంజయ్ రౌత్‌కు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే ఆయన వల్లే మొదటగా ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరారు. ఇప్పుడు ఆరుగురు ఎంపీలు కూడా చేరుతున్నారు."ఎంపీల పార్టీ మార్పు గురించి తనకు అధికారిక సమాచారం లేదని శివసేన మీజ డాక్టర్ మనీషా కయాండే చెప్పారు. "ఎవరూ రెబెల్స్ కాదు. వారు శివసేనలో చేరుతున్న 'శివ సైనికులు'. దీని గురించి నాకు ఎటువంటి అధికారిక సమాచారం లేదు. ఏక్‌నాథ్ షిందే కచ్చితంగా దీనిని స్వాగతించారు. ఆదివారం ఓమ్రాజే నింబాల్కర్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఇతర ఎంపీలు కూడా తమ నియోజకవర్గ ప్రజలను కలిశారు. సోమవారం ఏదైనా శుభవార్త రావచ్చు." అని ఆమె అన్నారు. అందువల్లే పార్టీని వీడుతున్నా : రెబెల్ ఎంపీమరోవైపు సోమవారం పార్టీని వీడుతున్నట్లు శివసేన ( అష్టికర్ ప్రకటించారు. అయితే పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రేపై తనకు ఎలాంటి అసంతృప్తి లేదని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన వీడియోలో స్పష్టం చేశారు. పార్లమెంటరీ పార్టీ సమావేశాని కి హాజరుకాకపోవడం వల్ల తమపై చూపిన అవిశ్వాసం, వాడిన కఠినమైన భాష కారణం గానే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. కాగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారం టూ నగేశ్ పాటిల్? కుమారుడు కృష్ణ అష్టికర్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. ఆరుగురు ఎంపీలు దుమ్మాఅంతకుముందు జూన్ 18న ఢిల్లీలో జరిగిన శివసేన ఖదీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి 9మంది ఎంపీల్లో అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభావూ వాజేలతో పాటు పార్టీకి చెందిన ఏకైక రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ మాత్రమే హాజరయ్యారు. విప్ జారీ చేసినప్పటికీ ఆరుగురు రెబెల్ ఎంపీలు నగేష్ అష్టికర్, సంజయ్ జాదవ్, సంజయ్ దేశ్‌ముఖ్, సంజయ్ దినపాటిల్, ఓంప్రకాష్ రాజేనింబాల్కర్, భావూసాహెబ్ వాక్‌చౌరేలు సమావేశానికి దూరంగా ఉన్నారు. వారంతా తమను ఏక్‌నాథ్ శిందే సారథ్యంలోని శివసేనలో విలీనం చేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఓ లేఖ రాశారు. తాజాగా ఆ పార్టీలో విలినం కానున్నట్లు తెలిపారు. బీజేపీపై ఆదిత్య ఠాక్రే ఫైర్శివసేన ( UBT) ఎంపీల తిరుగుబాటు నేపథ్యంలో ఆ పార్టీ నేత ఆదిత్య ఠాక్రే బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పార్లమెంటులో సాధించే లక్ష్యంతోనే శివసేన ( UBT) ఎంపీలు, ఎమ్మెల్యేలను బీజేపీ విడదీస్తోందని ఆరోపించారు. "బాబాసాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశంతోనే వారు మా ఎంపీలు, ఎమ్మెల్యేలను విడదీస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఓటర్లు వారిని అడ్డుకున్నారు. దాంతో వారికి కేవలం 240 మంది ఎంపీలు మాత్రమే దక్కారు. కానీ ఇప్పుడు పార్టీలను చీల్చడం ద్వారా వారు మళ్లీ అదే ప్రయత్నం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చడమే వారి ప్రధాన లక్ష్యం. వీరంతా వీఎూ మిత్రపక్షాల సహకారంతో శివసేన (ఖదీ) అభ్యర్థులుగా ఎన్నికయ్యారు. కానీ ఇప్పుడు ప్రజల తీర్పుకు విరుద్ధంగా అధికార

# పాక్ ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడు ఛత్తీస్‌గఢ్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు




**ఛత్తీస్‌గఢ్:** పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐకి చెందిన స్లీపర్ సెల్ సభ్యుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని పంజాబ్‌కు చెందిన సేవక్ సింగ్ (23)గా గుర్తించారు. సేవక్ సింగ్ మొబైల్ కాల్ రికార్డులను పోలీసులు పరిశీలించగా, అనుమానాస్పద నంబర్లతో వీడియో కాల్స్, వాట్సాప్ చాటింగ్ జరిపినట్లు తేలింది. దీంతో పాక్ ఐఎస్ఐతో సంబంధం ఉన్న ఈ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంపంజాబ్‌లోని తర్న్ తారన్ జిల్లాకు చెందిన సేవక్ సింగ్ గత నాలుగు నెలలుగా అకల్తారా నగరంలోని మినీ మాతా చౌక్‌లోని రాజీవ్ కేడియాకు చెందిన ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఒక బంధువు ద్వారా జేఎస్‌డబ్ల్యూ పవర్ కంపెనీలో ఉద్యోగం పొందాడు. ఆ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జాంజ్‌గిర్ చంపాలో నేరాల పెరుగుదల, ఇతర రాష్ట్రాల నుంచి కార్మికుల రాక దృష్ట్యా అద్దెదారుల వివరాలను ధ్రువీకరించాలని ఎస్పీ విజయ్ కుమార్ పాండే స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసుల సోదాల్లో బయటపడ్డ నిజంఈ క్రమంలో అకల్తారా పోలీసులు సేవక్ సింగ్ ఉంటున్న అద్దె ఇంటికి వెళ్లారు. అతడి వివరాలను కోరారు. అప్పుడు సేవక్ సింగ్ ప్రవర్తన అనుమానాస్పదంగా అనిపించడంతో పోలీసులు అతడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించారు. ఆ మొబైల్‌తో నిందితుడు అనుమానాస్పద నంబర్లతో వీడియో కాల్స్, వాట్సాప్ చాటింగ్ జరిపినట్లు వెల్లడైంది. ఈ కాల్ రికార్డులు, వీడియో సంభాషణల ఆధారంగా సేవక్ సింగ్ ఐఎస్ఐ స్లీపర్ సెల్ సభ్యుడని పోలీసులు గుర్తించి, వెంటనే అతడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అలాగే ఈ అరెస్ట్ గురించి యాం టీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)కు సమాచారం ఇచ్చారు. విచారణలో విస్తుపోయే నిజాలుసేవక్ సింగ్ మొబైల్ ఫోన్‌లో ఐఎస్ఐకి సంబంధించిన అనేక కీలక వివరాలు పోలీసులకు లభించాయి. దీంతో పోలీసులు అతడ్ని మరింతగా ప్రశ్నించారు. అప్పుడు పోలీసులతో కీలక విషయాలు పంచుకున్నాడు సేవక్ సింగ్. సోషల్ మీడియాలో ఐఎస్ఐ వీడియోలు చూసిన తర్వాత ఒక నంబర్‌కు తన వివరాలు పంపానని చెప్పాడు. ఆ తర్వాత తనకు రూ.20,000 అందిందని వెల్లడించాడు. డబ్బు పంపిన వ్యక్తి తనను ప్రస్తుత లొకేషన్, ఆ ప్రాంతానికి సంబంధించిన వీడియోను పంపమని కోరాడని స్పష్టం చేశాడు. అప్పుడు తాను బిలాస్‌పూర్ జిల్లాలోని ఎన్‌టీపీసీ ప్లాంట్, జేఎస్‌డబ్ల్యూ పవర్ కంపెనీకి సంబంధించిన లొకేషన్ వివరాలు, వీడియోలను పంపానని చెప్పాడు.

# ఖతార్ సహజవాయువు కేంద్రం వద్ద పేలుడు.. 54 మందికి గాయాలు, 18 మంది మిస్సింగ్



**దోహా:** ఖతార్‌లోని కీలకమైన సహజవాయువు కేంద్రం వద్ద ఆదివారం రాత్రి భారీ పేలుడు( ఘటన జరిగింది. ఆ క్షేత్రంపై ఇటీవల ఇరాన్ బాంబు దాడి చేసింది. అయితే ఆ కేంద్రంలో మళ్లీ ఆపరేషన్స్ ప్రారంభించేందుకు వర్కర్లు ప్రయత్నించారు. ఆ సమయంలో పేలుడు జరిగింది. ఆ ప్రమాదంలో 54 మంది గాయపడ్డారు. మరో 18 మంది మిస్సింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. రాస్ లాఫన్ పారిశ్రామిక వాడలో పేలుడు ఘటన సంభవించింది. ఆ ఘటన వల్ల ప్రపంచ ఇంధన మార్కెట్‌లో మరింత ఆందోళనకర వాతావరణం నెలకొన్నది. సహజవాయువుల ఉత్పత్తిలో ప్రపంచ వ్యాప్తంగా ఖతార్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో.. అయితే ఇటీవల ఖతార్ తన ఉత్పత్తిని తగ్గించుకున్నది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఎగుమతి టర్మినల్‌ను పునర్ ప్రారంభించాలని ఖతార్ భావించారు. అయితే ఆదివారం పని జరుగుతున్న సమయంలో భారీ పేలుడు ఘటన జరిగింది. ఆ దేశ ప్రభుత్వానికి చెందిన బార్జన్ గ్యాస్ సప్లై కేంద్రంలో ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఏ మేరకు నష్టం జరిగిందో ఇంకా అధికారులు అంచనా వేయలేదు. బార్జన్ ప్లాంట్‌లో ప్రతి రోజు సుమారు 1.4 బిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్‌ను అమ్మే సామర్థ్యం ఉన్నది. రాస్ లాఫన్ పారిశ్రామిక వాడపై గత మార్చిలో ఓ ఇరాన్ మిస్సైల్ ఢీకొన్నది. దీంతో ఖతార్ అక్కడ ఉత్పత్తి ఆపేసింది.

# చికాగోలో కాల్పుల ఘటనలు.. ఏడుగురు మృతి, 38 మందికి గాయాలు



**చికాగో:** అమెరికాలోని చికాగోలో ఇటీవల కాల్పుల ఘటనలు) చోటుచేసుకున్నాయి. శుక్రవారం నుంచి జరిగిన ఆ ఘటనల్లో సుమారు ఏడు మంది మృతిచెందారు. మరో 38 మంది గాయపడ్డారు. అమెరికాలో అతిపెద్ద మూడవ నగరమైన చికాగోలు జరుగుతున్న హింసాత్మక ఘటన పట్ల అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఆ సిటీలో మిలిటరీని ప్రవేశపెట్టేందుకు ఆయన ఆలోచిస్తున్నట్లు తెలిసింది. సిటీలో సుమారు 20కు పైగా ప్రదేశాల్లో కాల్పుల ఘటనలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఓ ప్రదేశంలో సామూహిక కాల్పుల ఘటన జరిగింది. అక్కడ 12 మంది గాయపడ్డారు. ఓ ఎస్‌యూవీ నుంచి వ్యక్తి గన్‌తో ఫైరింగ్ చేశాడు. చికాగోలో పరిస్థితి అదుపు తప్పడంతో అక్కడ ఆందోళనకరంగా మారింది. చికాగోను సురక్షిత నగరంగా మార్చగలనని తన ట్రుత్ సోషల్ పోస్టులో ట్రంప్ పేర్కొన్నారు.

# సీఎం విజయ్ బర్త్‌డే స్పెషల్ శిశువులకు బంగారు ఉంగరాల కానుక



**చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయా నికి శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి, తమి ళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత దళపతి విజ య్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘన ంగా నిర్వహిస్తున్నారు. అభిమానులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు, అన్న దానాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ తమ అభిమాన నాయకుడి జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా తూత్తుకుడి జిల్లాలో చోటుచేసుకున్న ఓ వినూత్న కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజు నాడే జన్మించిన నవజాత శిశువులకు బంగారు ఉంగరాలను బహూకరించడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జూన్ 22 ముఖ్యమంత్రి విజయ్ జన్మదినం రోజున తూత్తుకుడి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మొత్తం ఆరుగురు శిశువులు జన్మించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి శ్రీనాథ్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని తల్లులు, శిశువుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఆ ఆరుగురు నవజాత శిశువులకు ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు ఉంగరాలను మంత్రి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమం ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. తమ పిల్లలు ముఖ్యమంత్రి విజయ్ పుట్టినరోజు నాడే జన్మించడం, అదే సమయంలో ప్రభుత్వ మంత్రి చేతుల మీదుగా బంగారు కానుక అందుకోవడం పట్ల ఆయా కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో అభిమానులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. దళపతి విజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని తమిళనాడు వ్యాప్తంగా టీవీకే కార్యకర్తలు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానాలు, రక్తదాన పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తూత్తుకుడిలో నవజాత శిశువులకు బంగారు ఉంగరాలు అందజేసిన ఈ కార్యక్రమం మాత్రం విజయ్ అభిమానుల ప్రత్యే కమైన అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL-MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com